# 29

# లోబడని తిరుగుబాటు చేయు పిల్లలకు శ్రమ

## (యెషయా 30)

యెషయా ప్రవచించుచున్నంతటి ఈ విభాగంలో వారి పై తీర్పు కొనసాగుచునే యున్నది. 18 నుండి 20 అధ్యాయాల్లో ఐగుప్తు పై మరియు ఇతియోఫియా పై దేవుని వాక్కును యెషయా పల్కుతున్నాడు. అంతేకాదు ఆ సందేశం యితర దేశాలపై కూడ కొనసాగియున్నది. ఎవరైతే ప్రభువునందు వారి విశ్వాస నమ్మకాలనుంచకుండ, వారి వారి ఆలోచనలను ఆయనకు కనబడకుండ మరుగుచేశారో వారికి గట్టి హెచ్చరిక 28 మరియు 29 అధ్యాయాల్లో కనబడుచున్నది. ఒకవేళ "శ్రమల పుస్తకం" (28–30 అధ్యాయాలు) యింతటితో ముగిస్తున్నప్పటికి యెషయా తన యొక్క నిందా వాక్కులు కొనసాగిస్తునేయున్నట్లున్నది.

ఐగుప్తుతో యూదా కుదిరించుకున్న సంధి సందర్భాల గురించి యెషయా వారిని 30 మరియు 31 అధ్యాయాల్లో తూలనాడుతున్నాడు. తర్వాత కొనసాగునది విశ్వాస నమ్మికలు: యూదా ప్రజలు వారి నమ్మకాలను కేవలం మనుష్యులతో సంధి చేసుకోవడంతోనే నిల్పుచున్నారా లేక ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునియందు నిల్పుచున్నారా? విచారకరమైన విషయమేమనగా వారు మనుష్యుల మీద ఆధారపడడం వరకే నేర్చుకున్నారు. అష్షూరు వారి బారినుండి కాపాడుకోడానికి అలా చేశారు. కాని వారెన్ని భయంకర పరిణామాలెదుర్కోవలసి వచ్చిందో ఈ రెండు అధ్యాయాలు తెల్పుచున్నాయి. మనుష్యుల యొక్క అపనమ్మకత దేవుని యొక్క నమ్మకత్వం మధ్య ఉన్న తారతమ్యాలను గురించి 30వ అధ్యాయం వివరించుచున్నది.[1]

### ఐగుప్తును నమ్ముకోవడంలో యూదా చేసిన పొరపాటు (30:1–7)

యెహోవా వాక్కు ఇదే
–లోబడని పిల్లలకు శ్రమ
పాపమునకు పాపము కూర్చుకొనునట్లుగా వారు నన్ను అడుగక ఆలోచన చేయుదురు
నా ఆత్మ నియమింపని సంధిచేసికొందురు
వారు నా నోటి మాట విచారణచేయక
ఫరోబలముచేత తమ్మును తాము బలపరచుకొనుటకు ఐగుప్తునీడను శరణుజొచ్చుటకు
ఐగుప్తునకు ప్రయాణము చేయుదురు.
ఫరోవలన కలుగు బలము మీకు అవమానకరమగును
ఐగుప్తునీడను శరణుజొచ్చుటవలన సిగ్గు కలుగును.
యాకోబు వారి అధిపతులు సోయనులో కనబడునప్పుడు
వారి రాయబారులు హానేసులో ప్రవేశించునప్పుడు
వారందరు తమకు అక్కరకు రాక యే సహాయమునకైనను ఏ ప్రయోజనమునకైనను

పనికిరాక
సిగ్గును నిందయు కలుగజేయు ఆ జనుల విషయమై సిగ్గుపడుదురు.
దక్షిణ దేశములోనున్న క్రూరమృగములను గూర్చిన దేవోక్తి
సింహీ సింహములును పాములును
తాపకరమైన మిడునాగులు నున్న
మిక్కిలి శ్రమ బాధలుగల దేశముగుండ వారు
గాడిదపిల్లల వీపులమీద తమ ఆస్తిని
ఒంటెల మూపులమీద తమ ద్రవ్యములను ఎక్కించుకొని
తమకు సహాయము చేయలేని జనమునొద్దకు వాటిని తీసికొని పోవుదురు.
ఐగుప్తువలని సహాయము పనికిమాలినది, నిష్ప్రయోజనమైనది
అందుచేతను - ఏమియు చేయక ఊరకుండు గప్పాలమారి అని దానికి పేరు పెట్టుచున్నాను.

"లోబడని పిల్లలు" (1 వచనం) యూదాకు నాయకులుగా ఉంటున్నారు (1:23) ఎందుచేతనంటే ఐగుప్తుతో "సంధి" చేసుకోడానికి నిశ్చయించుకున్నందున. అపాయ కాలంలో వారు మనుష్యులు తమ సమస్యలో జోక్యం చేసుకోవాలని యిష్టంగా కోరుకుంటారు (అనగా, ఐగుప్తునుండి) కాని దేవుని సహాయాన్ని మాత్రం వేడుకోరు సుమా! మన విశ్వాసాన్ని దారిమళ్ళించడం మహా గొప్ప పాపం.

రాయబారాన్ని ఐగుప్తుకు పంపడం దేవుని వాక్యాన్ని తిరస్కరిస్తు తిరుగుబాటు చేయడంలాంటి కార్యము. ఈలాంటి కార్యం ఎంత నిరుపయోగమైనదోనన్న విషయం 2 నుండి 5 వచనాల్లో స్పష్టంగా వివరించబడియున్నది. సోయను ఐగుప్తుకు ఉత్తరంగా ఉన్న పీఠభూమి మరియు హానేసు దక్షిణ దూర ప్రాంతంగా ఉంది. షాబాకే (క్రీ.పూ. 716-702) అనునతడు ఐగుప్తును ఒక బలమైన ఇతియోఫియ తెగద్వారా సమైక్యపర్చాడు.[2]

ఆ రాయబారుల ప్రయాణం చేస్తున్న భయంకర ప్రాంతాలనుండే ఆ ప్రజలను దేవుడు వారి బానిసత్వంనుండి విడుదలచేశాడు అంటూ యెషయా ఆ ప్రజలకు గుర్తు చేస్తున్నాడు. అతడిలా అన్నాడు, "సింహీ సింహములును పాములును తాపకరమైన మిడునాగులునున్న" (6 వచనం). మోషే కూడ యిదే భాషను వాడుతూ వాగ్దాన దేశాన్ని చేరుకొనకముందు ఇశ్రాయేలు ప్రజలు సంచరించిన భూభాగమిదేనంటూ వర్ణిస్తున్నాడు: "తాపకరమైన పాములును తేళ్లును కలిగి యెడారియై నీళ్లులేని భయంకరమైన ఆ గొప్ప అరణ్యములో ఆయన నిన్ను నడిపించెను, రాతిబండనుండి నీకు నీళ్లు తెప్పించెను" (ద్వితీయోపదేశకాండము 8:15). దేవుని చిత్తానికి విరుద్ధంగా ఆయన ప్రజలు ఐగుప్తు వైపుకు మళ్ళీ ఈ అపవిత్రమైన సంధిని కుదుర్చుకొంటున్నారు, అది "పనికిమాలినది నిష్ప్రయోజనమైనది" (7 వచనం).

ఐగుప్తు అనే పేరు సూచించడానికి "రాహాబు" అని వాడబడింది. అది *rahab* అనే హెబ్రీ పదంనుండి తీయబడింది. దాని అర్థం "తుఫాను స్వభావి లేదా వ్యతిరేకి" అని.[3] అది ఐగుప్తు యొక్క అతిశయానికి, గర్వానికి సూచనగా ఉన్నది, దానికసలు శక్తి లేనప్పటికి అంటే దానికి దేవుడు యిచ్చిన దానిమించివుందని గొప్పలు చెప్పుకుంటుంది. H. C. Leupold గారు వ్రాస్తు, యెషయా ఐగుప్తును గురించి "అది ఏమిచేయలేని పెద్ద నోరుగా ఉన్నదంటూ"[4] వ్రాస్తున్నాడు.

## వారి తిరుగుబాటు ద్వారా పోగొట్టుకున్న ఆశీర్వాదాలు (30:8-26)

### వారి తిరుగుబాటు గురించి నమోదు చేయబడిన విషయాలు (30:8-14)

> రాబోవు దినములలో చిరకాలమువరకు నిత్యము సాక్ష్యార్థముగా నుండునట్లు
> నీవు వెళ్ళి వారియెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము
> వారు తిరుగబడు జనులు అబద్ధమాడు పిల్లలు
> యెహోవా ధర్మశాస్త్రము విననొల్లని పిల్లలు
> దర్శనము చూడవద్దని దర్శనము చూచువారితో చెప్పువారును
> -యుక్త వాక్యములను మాతో ప్రవచింపకుడి
> మృదువైన మాటలనే మాతో పలుకుడి
> మాయాదర్శనములను కనుడి
> అడ్డము రాకుండుడి త్రోవనుండి తొలగుడి
> ఇశ్రాయేలు పరిశుద్ధదేవుని సంగతి మా యెదుట ఎత్తకుడి
> అని భవిష్యద్ జ్ఞానులతో పలుకువారునై యున్నారు.
> అందుచేతను ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు
> -మీరు ఈ వాక్యమువద్దని త్రోసివేసి బలాత్కారమును కృత్రిమమును నమ్ముకొని అట్టి వాటిని ఆధారము చేసికొంటిరి గనుక ఈ దోషము మీకు ఎత్తయిన గోడనుండి జోగిపడబోవుచున్న గోడ అండవలె అగును అది ఒక్క క్షణములోనే హఠాత్తుగా పడిపోవును.
> కుమ్మరి కుండ పగులగొట్టబడునట్లు ఆయన ఏమియు విడిచిపెట్టక దాని పగులగొట్టును
> పొయిలోనుండి నిప్పు తీయుటకు గాని
> గుంటలోనుండి నీళ్లు తీయుటకు గాని దానిలో ఒక్క పెంకైనను దొరకదు.

యెషయా యిలా సూచిస్తున్నాడు, "రాబోవు దినములో చిరకాలమువరకు నిత్యము సాక్ష్యార్థముగా నుండునట్లు నీవు వెళ్ళి వారియెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము" (8 వచనం). "ఒక శిలాపలకం" గాని "ఒక గ్రంథపు చుట్ట" గాని సామాజిక, వ్యక్తిగత వివరాలను తెలియజేస్తాయి.[5] ఏదెలావున్నా యిక్కడ చెప్పబడిన మాటలో ఉన్న గొప్ప భావం ఏమనగా దేవుని యొక్క నమ్మకత్వము, ఆయన తన వాగ్దానాల నెరవేర్పు అనేది ఎలావుంటుందో ఆ సత్యాలను ప్రవచనాల ద్వారా నివేదికగా నమోదు చేయబడి భద్రపర్చబడి యుండవలెననునదియే.

ఇలాంటి లిఖిత పూర్వకమైన సందేశం ఎందుకు అవసరమంటే, యూదాలోవున్న ప్రజలు "తిరుగుబాటు చేయు ప్రజలు" కాబట్టి (9 వచనం). ఇక్కడ "తిరుగుబాటు" *m^e^ri* అనే మాట యెషయాలో కేవలం ఈ వచనంలోనే ప్రత్యేకంగా వాడబడినది, కాని యిది యెహెజ్కేలు యొక్క ప్రవచనంలో తరచుగా (2:5, 6, 8; 3:9, 26, 27; 12:2, 3). వారి తిరుగుబాటు వివరణ ఏమనగా "వారు ప్రభువు యొక్క సూచనలు వినకుండ పెడచెవి3ని పెట్టినారని."

"మృదువైన మాటలు" (10 వచనం) వినడానికి ప్రజలు కోరుకుంటున్నారని దాని వల్ల కలిగే పరిణామాలు గురించి యెషయా వర్ణించుచున్నాడు. వారికి కావలసిందల్లా పొగడ్తల మాటలు మాత్రమే. ప్రకటించవద్దని వారు ప్రవక్తలకు చెప్పడం లేదు కాని వారి సత్య సంబంధమైన సందేశంనుండి వారికి వర్తించే హెచ్చరికలు, ఆజ్ఞలలాంటివి పూర్తిగా తొలగించవలెనని కోరుకుంటున్నారు. వారికంతా "దర్శనములు మాయ మాటలు మాత్రమే

కావలెనంటున్నారు” కాని “ఇశ్రాయేలు పరిశుద్ధుని గూర్చిన సత్యపు మాటలు వారికక్కరలేదు” (11 వచనం). వారి వైఖరి చూస్తే ఎలావుందంటే పాపం అల్లింత దూరం ఉండగానే దాన్ని ఎదిరిస్తారు, వారి జీవిత విధానంలో ఎలాంటి మార్పు చేర్పులు చేసుకోడానికి రాజీపడరు, శోధింపబడరు. వారెంతో నిబ్బరంగావుంటారు. ఏదెలావున్నా ఎలాంటి పరిస్థితులెదురైనా దేవుని సేవకుడు మాత్రం ఎల్లప్పుడు దైవ వాక్యాన్ని వెల్లడి చేస్తాడు.

దేవుని వాక్యాన్ని తిరస్కరించి, పెడచెవిని బెట్టి “బలత్కారమును కృత్రిమమును” నమ్ముకొని ఆధారపడిన యూదా పైకి ఎలాంటి పరిణామాలు సంభవించాయో గమనార్హం (12-14 వచనాలు). “ఎత్తయిన గోడ” హఠాత్తుగా విరిగి పడిపోతే ఎలాంటి విపత్తు సంభవిస్తుందో (13 వచనం) లేదా “కుమ్మరి కుండలు పగుల గొట్టిన విధానంగాను” ఉంటుంది (14 వచనం).

**పశ్చాతాపపడవలెననుటయే దేవుని యిష్టం (30:15-17)**

> ప్రభువును ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుడునగు యెహోవా ఈలాగు
> సెలవిచ్చుచున్నాడు
> -మీరు మరలి వచ్చి ఊరకుండుటవలన రక్షింపబడెదరు
> మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును.
> అయినను మీరు సమ్మతింపక - అట్లు కాదు, మేము గుఱ్ఱములనెక్కి పారిపోవుదుమంటిరి.
> కాగా మీరు పారిపోవలసి వచ్చెను.
> మేము వడిగల గుఱ్ఱములను ఎక్కి పోయెదమంటిరే
> కాగా మిమ్మును తరుమువారు వడిగలవారుగా నుందురు.
> మీరు పర్వతముమీదనుండు కొయ్యవలెను
> కొండమీదమండు జెండావలెను అగువరకు
> ఒకని గద్దింపునకు మీలో వెయ్యిమంది పారిపోయెదరు
> అయిదుగురి గద్దింపునకు మీరు పారిపోయెదరు.

వారేమి తిరస్కరించారో అన్న సంగతిని ప్రజలకు దేవుడు తెలియజేస్తున్నాడు: “మీరు మరలి వచ్చి ఊరకుండుటవలన రక్షింపబడెదరు మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును” (15 వచనం). Christopher Seitz గారు యిలా వ్రాస్తున్నారు,

> యెషయా సందేశమంతటిని సంక్షిప్తంగా చెప్పాలంటే 30వ అధ్యాయంలో దాన్ని మనం గమనించగలం, దేవునియందు పరిపూర్ణ నమ్మిక యుంచడం ద్వారా, రక్షణ, శక్తి సామర్థ్యాలు ఎలా లభిస్తాయో సీయోను పట్ల ఆయన ఎంత శ్రద్ధ కలిగియున్నాడో అన్న సంగతి (30:15). ఈలాంటి దృఢమైన నమ్మకం, రాజకు కావాలి, యాజకునికి కావాలి, ప్రవక్తకు కావాలి, మరియు యూదా నాయకులకు కావాలి, యింకా దేవుని ప్రజలనబడినవారికి కావాలి. ఎలాంటి ప్రణాళిక గాని, ప్రయత్నంగాని, దేవునిపై మన పరిపూర్ణ విశ్వాసం ముందు సాటికానేకాదు.[6]

మొట్టమొదటిగా, “మారుమనస్సు” (*shubah*) అనగా దేవుని వైపు “మరలుట” లేదా “తిరుగుట.” ఇది “విశ్రాంతి” లేదా యింకో విధానంగా చెప్పాలంటే “నెమ్మది” అని అర్థం. యిది భయం, ఆందోళన, కలతలకు విభిన్నంగా ఉంటుంది. పశ్చాత్తాపపడడం ద్వారా వారి శత్రువులనుండి రక్షణ, మరియు ప్రభువులో “నిరీక్షణ నెమ్మది” కలుగజేస్తు

"శక్తిమంతులుగా" చేస్తుంది. ప్రభువును నమ్మకంగా అనుసరించే వారి నడవడి స్వభావాలు యిలానే ఉంటాయి.

"అయినను మీరు సమ్మతింపక" (16 వచనం). రక్షణార్థమై ప్రభువు ఏర్పాటును వారు స్వీకరించక వారి వారి స్వంత మార్గాలు రూపుదిద్దుకున్నారు. వారు గుఱ్ఱముల (అశ్వధళాన్ని) సైనిక బలము పై (కాల్బలము) ఆధారపడినందున అది వారి పతనమునకు దారితీసింది (17 వచనం).

## దేవుడు కృపగలవాడు న్యాయవంతుడు (30:18)

కావున మీయందు దయచూపవలెనని యెహోవా ఆలస్యముచేయుచున్నాడు
మిమ్మును కరుణింపవలెనని ఆయన నిలుపబడి యున్నాడు
యెహోవా న్యాయముతీర్చు దేవుడు
ఆయన నిమిత్తము కనిపెట్టుకొనువారందరు ధన్యులు.

దేవునియొక్క గుణలక్షణాలను కొన్నింటిని యెషయా వర్ణించుచున్నాడు: కరుణ, కృప, న్యాయవంతుడు, మరియు ఆశీర్వాదములనిచ్చేవాడు (18 వచనం). ఆయనలో ఈ స్వభావ లక్షణాలన్ని నమ్మకంగావున్నాయి. ఆయనలో నీతి న్యాయములు గల లక్షణమున్నది కాబట్టి ఆయన న్యాయం జరిగేటట్లు చూస్తున్నాడు; అయినప్పటికి ఆయన "అంతరంగం"లో కోరుకునేది [*yechakkeh*] కృపా బాహుళ్యములు, మరియు ఆయనపై ఆధారపడిన వారికి కనికరాన్ని చూపడం, భయంకర పరిస్థితుల్లో కూడ ఆయన దయాకనికరాలు నిలిచిపోవు (విలాపవాక్యములు 3:22, 23). ఇక్కడ "నిలువబడియున్నాడు" అనే మాట ఆయన ఎంతో నిరీక్షణతో వేచియున్నాడు అని అర్థమిస్తుంది. ఈ వచనం గతంలోవున్న విపత్కర పరిస్థితులను చేధించుకుని వస్తుంది. ప్రభువునొద్దకు తిరిగినవారికి మంచి రోజులు రాబోతున్నాయన్న నిరీక్షణకు నాంది ప్రస్తావనగా నిలుస్తుంది.

## పశ్చాత్తాపపడినవారికి ఆశీర్వాదాలు (30:19-26)

సీయోనులో యెరూషలేములోనే యొక జనము కాపురముండును.
జనమా, నీవిక నేమాత్రము కన్నీళ్లు విడువవు
ఆయన నీ మొఱ విని నిశ్చయముగా నిన్ను కరుణించును
ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును.
ప్రభువు నీకు క్లేశాన్నపానముల నిచ్చును
ఇకమీదట నీ బోధకులు దాగియుండరు
నీవు కన్నులార నీ బోధకులను చూచెదవు
మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను
-ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు
వినబడును.
చెక్కబడిన మీ వెండి ప్రతిమల కప్పును
పోతపోసిన మీ బంగారు విగ్రహముల బట్టలను మీరు అపవిత్రపరతురు
హేయములని వాటిని పారవేయుదురు
-లేచిపొమ్మని దానితో చెప్పుదురు.

యూదా దేవుని తిరస్కరించినప్పటికి ఒక వాగ్దానం మాత్రం నిలిచియున్నది: "ఆయన నీ మొఱ్ఱ విని నిశ్చయముగా నిన్ను కురుణించును" (19 వచనం). ఎలాగనగా దేవుడు ఆనాడు ఐగుప్తులో ఉన్నత ప్రజల మొఱను ఆలకించియున్నాడు (నిర్గమకాండము 3:7, 9), అదేవిధంగా యూదాలో కూడ ఎవరైతే పశ్చాత్తాపంతో ఆయన వైపుకు మరలుతారో వారి మొఱ్ఱకూడ ఆలకించగలడు (19:20).

యెషయా యింకా యిలా అంటున్నాడు, "ఇకమీదట నీ బోధకులు దాగియుండరు" (20 వచనం). దేవుడు తనను తాను "బోధకుడు" అంటు కనబర్చుకోవడం యెషయా అంతటిలో యిది ఒకే ఒకసారి. ఈ బోధకుని బోధలు విన్నవారు ఆయన "మార్గం"లో "నడచుటయే" (21 వచనం) మరియు "పోతపోసిన బంగారు విగ్రహములను" తీసివేయాడానికి (22 వచనం).

> నీవు నీ భూమిలో విత్తుటకు నీ గింజలకు కావలసిన వాన ఆయన కురిపించును
> భూమి రాబడియైన ఆహారద్రవ్యమిచ్చును
> అది విస్తార సార రసములు కలదై యుండును
> ఆ దినమున నీ పశువులు విశాలమైన గడ్డిబీళ్లలో మేయును.
> భూమి సేద్యముచేయు ఎద్దులను లేత గాడిదలును చేటతోను జల్లెడతోను చెరిగి జల్లించి
>     ఉప్పుతో కలిసిన మేత తినును.
> గోపురములు పడు మహా హత్యదినమున
> ఉన్నతమైన ప్రతి పర్వతముమీదను ఎత్తయిన ప్రతి కొండమీదను
> వాగులును నదులును పారును.
> యెహోవా తన జనుల గాయము కట్టి వారి దెబ్బను బాగుచేయు దినమున
> చంద్రుని వెన్నెల సూర్యుని ప్రకాశమువలె ఉండును
> సూర్యుని ప్రకాశము ఏడు దినముల వెలుగు ఒక దినమున ప్రకాశించినట్లుండును.

దేవుడు, తన వైపుకు తిరిగినవారికి ఎంతో విస్తారమైన పాడిపంటలను సమృద్ధి ఆశీర్వాదాలు కుమ్మరించి ముంచెత్తి పోస్తాడు అని యిక్కడ చెప్పబడుతుంది. మంచి వర్షం, గొప్ప పంట, పచ్చని పచ్చిక బీళ్ళు, జలజలా పారే జీవజలముల నదులు మరియు చక్కని సూర్య రశ్మి, వారికి ఆయన అందించే ఆశీర్వాదాలు. దేవుడు తన ప్రజలకు అందించే వీట న్నింటిని గురించి రూపకాలంకారంగా అందించబడుతుంది.

### అష్షూరు పై శిక్ష (30:27-33)

> ఇదిగో కోపముతో మండుచు దట్టముగా లేచు పొగతో కూడినదై
> యెహోవా నామము దూరమునుండి వచ్చుచున్నది
> ఆయన పెదవులు ఉగ్రతతో నిండియున్నవి
> ఆయన నాలుక దహించు అగ్నిజ్వాలవలె ఉన్నది.
> ఆయన ఊపిరి కుతికలలోతు వచ్చు ప్రవాహమైన నదివలె ఉన్నది
> వ్యర్థమైనవాటిని చెదరగొట్టు జల్లెడతో అది జనములను గాలించును
> త్రోవ తప్పించు కళ్లెము జనుల దవడలలో ఉండును.
> రాత్రియందు పండుగ నాచరించునట్లుగా మీరు సంగీతము పాడుదురు
> ఇశ్రాయేలునకు ఆశ్రయదుర్గమైన యెహోవాయొక్క పర్వతమునకు

పిల్లనగ్రోవి నాదముతో ప్రయాణము చేయువారికి కలుగనట్టి హృదయసంతోషము కలుగును.

“యెహోవా నామము” (27 వచనం) ఆయనేమైయున్నాడో అనడానికి సూచనగాయున్నది: ఆయన వ్యక్తిత్వం, ఆయన ప్రత్యక్షత, మరియు ఆయన క్రియలు.[7] శత్రువుని ఓడించడానికి ఆయన ఒక గొప్ప యుద్ధ శాలిగా వేంచేయుచున్నాడు, హెబ్రీ గ్రంథకర్త యిలా అంటున్నాడు, “జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము” (10:31).

మత సంబంధమైన పండుగలు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకొనే సమయాలు. సీయోను కొండపై యెరూషలేములోయున్న ఆలయము దేవుని సన్నిధికి గుర్తుగా ఉన్నది. అది – “ఇశ్రాయేలు యొక్క నిత్యాశ్రయ దుర్గముగా” – దేవుడు తన ప్రజలతో ఉన్నాడనడానికి సూచనగా ఉన్నది. ఇంతకుముందు యెషయా వారిని దర్శించి యిలా చెప్పియున్నాడు, “యెహోవా యెహోవాయే నిత్యాశ్రయ దుర్గము యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి” (26:4).

యెహోవా తన ప్రభావముగల స్వరమును వినిపించును
ప్రచండమైన కోపముతోను దహించు జ్వాలతోను పెళపెళయను గాలివాన వడగండ్లతోను
తన బాహువు వాలుట జనులకు చూపించును.
యెహోవా దండముతో అష్షూరును కొట్టగా అది ఆయన స్వరము విని భీతినొందును.
యెహోవా అష్షూరు మీద పడవేయు నియామక దండమువలని ప్రతి దెబ్బ
తంబుర సితారాల నాదముతో పడును
ఆయన తన బాహువును వానిమీద ఆడించుచు యుద్ధము చేయును.
పూర్వమునుండి తోపెతు సిద్ధపరచబడియున్నది
అది మొలెకు దేవతకు సిద్ధపరచబడియున్నది
లోతుగాను విశాలముగాను ఆయన దాని చేసి యున్నాడు
అది అగ్నియు విస్తారకాష్ఠములును కలిగియున్నది
గంధక ప్రవాహమువలె యెహోవా ఊపిరి దాని రగుల బెట్టును.

“యెహోవా తన ప్రభావముగల స్వరమును వినిపించును ప్రచండమైన కోపముతోను దహించు జ్వాలతోను ... తన బాహువు వాలుట చూపించును” (30 వచనం). యిక్కడ దేవుని యొక్క “బాహువు” అనే మాట ప్రవక్త తరచుగా వాడడం అలంకార ప్రాయంగావుంటూ దుష్టులకు తీర్పు తీర్చుటను వివరిస్తున్నది (40:10; 51:9; 52:10) మరియు తన ప్రజలను ఆయన ఎలా కాపాడుకుంటాడో అని కూడ వివరణ లభిస్తుంది (40:11; 59:16; 62:8; 63:5).

రక్త దాహంగల ప్రజలు పూర్తిగా నాశనం చేయబడవలెను అనేదానికి సూచనగా అష్షూరు రాజువుంటున్నాడు. తోపెతు అతన్ని ఆహ్వానించి స్వీకరించడానికి సిద్ధంగాయున్నాడు. “తోపెతు” హిన్నోము లోయకు దక్షిణంగా ఉన్న భూభాగము. ఆ ప్రదేశంలో మొలెకు అనే దేవతకు సొలొమోను గొప్పగా ఆవిష్కరించాడు. తద్వారా పాపం చేశాడు, “అమ్మోనీయుల హేయమైన దేవత” (1 రాజులు 11:7ఎ). ఇక తక్కిన రాజులంతా అతని విధానం అనుసరిస్తూ వారివారి కుమారులను, కుమార్తెలను హిన్నోమి లోయలోని మొలెకుకు అర్పించారు (యిర్మీయా 32:35). అందుచేత ఆ ప్రదేశానికి ఒక చెడ్డ పేరు మనుష్యుల మనసుల్లో ఒకవాడుక పేరుగా

పడిపోయింది. చెత్తాచెదారం అంతా కాల్చివేయడానికి రాజైన యోషీయా ఒక ప్రత్యేక స్థలాన్ని కేటాయించాడు. క్రొత్త నిబంధనలో *Gehenna* (అనుపదం "నరకం"), నిత్యం కాలే మంట అనే పదాన్ని "హిన్నోము లోయ" అనే మాటనుండి ఉత్పాదించబడినది (మత్తయి 5:22, 29, 30; 10:28; యాకోబు 3:6 చూడు).

---

సూచనలు

[1]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, III.: InterVarsity Press, 1993), 244. [2]Ibid., 246. [3]R. Laird Harris, Gleason L. Archer, Jr., and Bruce K. Waltke, eds., *Theological Workbook of the Old Testament* (Chicago: Moody Press, 1980), 2:834. [4]H. C. Leupold, *Exposition of Isaiah: Chapters 1-39* (Grand Rapids, Mich.: Baker Book House, 1968), 471. [5]Motyer, 247. [6]Christopher R. Seitz, *Isaiah 1-39,* Interpretation: A Bible Commentary for Teaching and Preaching (Louisville: John Knox Press, 1993), 219. [7]Homer Hailey, *A Commentary on Isaiah* (Grands Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 260.

---

# వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

## ❖❖❖ దేవుడు లేని ఏ ప్రణాళిక అయినా నిరుపయోగం ❖❖❖ (30 అధ్యాయం)

యుద్ధ సమయంలో యూదా తన మిలటరీని బలపర్చుకోడానికి ఐగుప్తువైపు తిరి–గిందిగాని దేవుని దగ్గర వేడుకోడానికి మర్చిపోయింది. తిగ్లత్పిలేసెరు III మరణించిన తర్వాత అష్షూరు తన శక్తిసామర్థ్యాలను కోల్పోయింది, ఓటమికి గురవుచున్నది. "అష్షూరుకు సరైన రాజంటూ లేడు కాబట్టి, శత్రువుకు అది సరైన అదునుగా తయారయింది" అని అనుకుంది యూదా. ఇలాంటి సందర్భంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక వేసుకుని "ఐగుప్తుతో మనం సంధి సన్నాహాలు చేసుకున్నట్టయితే అష్షూరును లొంగతీసుకోడానికి శక్తి లభిస్తుంది" అనుకుంది యూదా.

చూడ్డానికైతే ఈ వ్యూహ ప్రణాళికలో ఎలాంటి పొరపాట్లు లేవు. అప్పటి యుద్ధ నిపుణులు సైతం బహుశా దీన్ని శభాష్ అంటూ మెచ్చుకోక తప్పలేదు. వాస్తవానికి యూదా, దేవుడులేకుండానే ఈ వ్యూహం అల్లింది. తనకున్నటువంటి శక్తిసంపన్నత తెలివితేటల పై ఆధారపడి యూదా ఈ వ్యూహం తానే స్వయంగా సంధిపరచుకున్నది దాంట్లో దేవుడ లేడు, ఆయనను ఈ విషయంలో సంప్రదించలేదు. దేవుని రాజ్యం, దేవుడు లేకుండానే యుద్ధ సన్నాహం చేస్తున్నారు. యూదా ఎలాంటి ప్రణాళిక చేస్తుందంటే, ఆ ప్రణాళిక ఎవరు చేసినా ఓడిపోవుటవంటి ప్రణాళిక మాత్రమే.

ఏ దేశమైనా ఏ వ్యక్తి అయినా దేవున్ని లెక్క చేయకుండ వారివారి గమ్యాలు నిర్ధారించుకుంటే ఎలాంటి దుష్టత్వాలు ఎదుర్కోవలసి వస్తుందో మనం వేరే చెప్పే పనిలేదు గదా? దేవుడులేని ఆలోచన ప్రణాళిక గురించి ఏమి చెప్పగలం?

*ఈలాంటి ప్రణాళికల గురించి మనం ఒప్పుకోవలసిందేమనగా యివన్ని "కేవలం మానవ ప్రణాళికలు" మాత్రమేనని.* ఏదో మనుష్యుల శక్తి సామర్థ్యము పై ఆధారపడితే యుద్ధం అంతంత మాత్రంగా కొనసాగగలదు. ఒక దేశానికి ఎంతో అధునాతనమైన ఆయుధ సంపత్తి, అత్యాధునికంగా తర్ఫీదైన కాల్బలం, ఎంతో శక్తి సామర్థ్యాలు కలిగిన సైనిక బెటాలియన్ ధళాలు యిలా ఎన్ని సంపత్తులున్నా అదంతా కేవలం భౌతికంగాలశక్తి సామర్థ్యాలకు మించి ఏమియు చేయలేదు. అందుచేత ఎవరైనా సరే దేవుడు లేకుండ ప్రణాళికలు వేస్తారో వారిలా ప్రశ్నించుకోవాలి, "నాకు కేవలం మనుష్యుల సహాయమే కావలనే? లేదా నాతో పాటు దేవుని శక్తి సమ్మిళితమైయుండుట అవసరమని నేను కోరుకుంటున్నానా?" దేవుడు నెపోలియన్‌ను మంచు గడ్డలతో జయించాడు అనే నానుడి కలదు. నెపోలియన్ ఎలాంటి ప్రతికూల వాతావరణాన్ని లెక్కచేయలేదు, కేవలం అతనికి ముందుచూపు లేకపోవడమే అతని పతనానికి కారణమయింది. మానవజాతి – ఎంత శక్తివంతమైన దేశమైన – కొన్ని కొన్ని పరిమితులకు గురియవుతుంది.

*ఇంకా మనం తెలుసుకోవలసిందేమంటే, "మనుష్యులను ఆశ్రయించి చేసే ప్రయత్నాలు, ప్రణాళికలు అంతా వృథా అని."* ఇప్పుడు యూదాకు కావలసింది మనుష్యుల శక్తికంటే మించిన శక్తి కావాలి. వాస్తవానికి ప్రతి దేశ పరిస్థితీ అదే. ఎలావున్నా యూదా మాత్రం ఐగుప్తును ఆశ్రయించింది. తనకు రక్షణ కోటగా నిల్వాలని కోరుకున్నది. ఒక్కసారి తుఫాను సుడిగాలి రేగిందంటే దాని నీడ కొట్టుకొనిపోతుంది, అప్పుడుగాని దాని సత్తా ఏంటో పరీక్షించదగును. మానవ శక్తి ఆశ్రయం ఎలాంటి రక్షణకు పనికి రావు. దేవుడిలా అంటున్నాడు, "ఫరోవలన కలుగు బలము మీకు అవమానకరమగును ఐగుప్తు నీడను శరణుజొచ్చుటవలన సిగ్గు కలుగును" (3 వచనం). నీ కలత, ఉత్కంఠ, నిరాశా నిస్పృహత నీకు ఆశ్రయాలు. దేవుడు తన ప్రక్కన లేకుండవుండే ప్రతి ఆశ్రయం నిరుపయోగమైనదే సుమా!

*అఖరిగా, మనం ఒప్పుకొనవలసిందేమంటే, ఈ ప్రణాళికలన్ని తిరుగుబాటు స్వభావం అనే దానితో రంగురంగుల పూత పూచబడినవే.* తాను లేకుండ తన ప్రజలు యుద్ధం చేయకూడదనేదే దేవుని ఉద్దేశం. ఆయన యూదాను ఈ మాటలతో గద్దించాడు: "లోబడని పిల్లలకు శ్రమ పాపము కూర్చుకొనునట్లుగా వారు నన్ను అడుగక ఆలోచన చేయుదురు … తమ్మును తాము బలపరచుకొనుటకు ఐగుప్తునకు ప్రయాణము చేయుదురు" (1, 2ఎ వచనాలు). ఆయన చిత్తాన్ని తెలుసుకోడానికి యూదా ఆయనను సమీపించలేదు. "దేవుడు అనుమతి యివ్వనిది ఏదైనను నిరుపయోగమన్న సంగతి; అది పాపమన్న సంగతి గ్రహించలేని స్థితిలోయున్నారు." యూదా యొక్క వైఖరి ఎలావున్నదంటే, "నేను దేవుని నమ్ముతాను కాని, నేను ఏమి చేయాలో నాకు తెలుసు. దేవుడు నాకు చెప్పనక్కరలేదు. నాకు నచ్చిన ప్రణాళికను రూపుదిద్దుకోగలను" దాని సంధి "పాపమునకు పాపము" అని దేవుడు చెప్పుచున్నాడు (1 వచనం). సలహా కోసం దేవున్ని కోరుకోక పోగా అది తన స్వయం శక్తి పై నిలిచి, ఎంతో గర్వంతో, అవిధేయతతో నిల్చిపోయింది.

ఎవరైనా యిలా అనవచ్చు: "యూదా చేసిన పనిలో ఏ నష్టాన్ని నేను చూడ్డం లేదు సుమా! యూదా తన్ను తాను కాపాడుకోడానికి ప్రయత్నించింది. అనేక సంవత్సరాలుగా అష్షూరు ద్వారా బెదరింపులు ఎదుర్కొంటుంది. అలాంటప్పుడు తన ప్రయత్నం తాను చేసుకోవడంలో తప్పేమున్నది?" అని. ఈ విధమైన దృక్పథం ఎంతో పొరపాటుతో కూడుకొనియున్నది. ఇదేమని

చెబుతుందంటే, ఎవడైనా సరే దేవునియందు పూర్తి నమ్మకం కలిగియుంటే అతడేదనుకుంటే అది చేయవచ్చు. మరోవిధంగా చూస్తే మనం దేవునియందు విశ్వాసం ఉంచినట్లయితే మనం ఆయన చిత్తాన్ని జరిగించేవారంగా, ఆయన నడి పింపుపై ఆధారపడేవారముగా ఉండాలి. ఎప్పుడైతే *దేవుడు నడిపిస్తాడో*, ఆయన తప్పకా సమకూర్చుతాడు. దానికి తోడు ఆయన నిన్ను నడిపిస్తూ సమకూర్చుతు ఉన్నప్పుడు ఆయనతో సన్నిహితమవుతావు. ఆయన నడిపింపు క్రిందవున్న ప్రజలు ఎల్లప్పుడు ఆయన క్షేమంలో ఉంటారు. మనం స్వంతగా చిత్రించుకున్న వ్యూహాన్ని అనుసరిస్తున్నామంటే దేవుని యొక్క జ్ఞానాన్ని ఆయనకు మన యెడల ఉన్న శ్రద్ధను తిరస్కరిస్తున్నట్లే. అలాంటప్పుడు మన యెడల దేవుడు బాధ్యుడు కాదు.

ఈ వాక్య భాగంలో ఉన్న ప్రాముఖ్యమైన పాఠాన్ని నేర్చుకున్నామా? యూదాకు ఎంత విధేయత కావలసివచ్చిందో అదే ఈనాడు మనకూ కావలసియున్నది. వాక్య భాగంలో బయలుపర్చబడిన రీతిగానే మనం దేవుని చిత్తానికి మనలను మనం అప్పగించుకోవాలి. మనం మన స్వంత ప్రణాళిక నిర్దేశించుకున్నామంటే, దేవుని అనుమతి, ఆయన జ్ఞాన సంపద లేని ప్రయాణానికి పూనుకున్నామని తెల్సుకోవాలి.

## ❖❖❖ మంచి జీవితానికి మార్గం ❖❖❖
## (30:15)

15వ వచనంలో యూదాకు ఒక శుభప్రదమైన జీవితాన్ని దేవుడు నిర్దేశిస్తున్నాడు. సమృద్ధియైన జీతం కోసం అత్యవసరమైన రక్షణ శక్తిని యూదా కల్గియుండాలని దేవుడు ప్రకటిస్తున్నాడు. ఆనందానికిగల రాజ మార్గం గురించి రెండు సూత్రాలు ఎంతో సంక్షిప్తంగా తెలిపెదరు. ఆయనిలా అంటున్నాడు, "ప్రభువును ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధ దేవుడునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – మీరు మరలి వచ్చి ఊరకుండుటవలన రక్షింపబడెదరు మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును" (15ఎ వచనం).

*మొదటి స్థాయి పశ్చాత్తాపపడుట మరియు నిర్భయంగా ఉండుట.* ఆయనిలా అంటున్నాడు, "పశ్చాత్తాపపడి నిర్భయంగా ఉన్నట్లయితే నీవు రక్షింపబడుదువు." పాపం విషయమైన పశ్చాత్తాపం, తిరుగుబాటు స్వభావం నుండి విరమించుకుంటే, అప్పుడు వారికి అపాయంనుండి విడుదల మరియు ఆత్మీయ మరణం నుండి తప్పించుకొనుట ఏమిటో వాళ్ళు తెలుసు కుంటారు. ఇక్కడ "పశ్చాత్తాపం" అంటే దేవునివైపు తిరగడం, దుష్టత్వాన్ని విడిచిపెట్టడం, విరమించుకోవడం లాంటిది. మరియు "విశ్రాంతి" అనేది దేవుని చిత్తానికి మనలను మనం అప్పగించుకున్నట్టయితే ఆ జీవితంలో శాంతి సమాధాలు అనుభవించడం వంటిది.

*రెండవది, నెమ్మది, నమ్మిక.* ఆయనిలా అన్నాడు, "నెమ్మది నిమ్మళములోనే మీ బలమున్నది." జీవించడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు ఆయనయందు పూర్తి విశ్వాస నమ్మికలు కలిగివుంటేనే లభిస్తాయి. విశ్వాసి జీవితం ఎప్పుడూ నిరాశ నిస్పృహలు చింతించడం ద్వారా కొనసాగదుగాని, దేవుని చిత్తానికి అప్పగించుకొని ఆయన మంచితనం, భద్రతమీద ఆధారపడియుంటేనే సుఖమయం అవుతుంది.

దేవుడనుగ్రహించే ఆనందమయ జీవితం ఎలా ఉంటుందో అన్న విషయాన్ని ఈ వచనం

వివరిస్తుంది. ఇది అపొస్తలుల కార్యంలోని 3:19, 20తో సమానంగా పోల్చబడింది: "ప్రభువు సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీ కొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి." ప్రతివారు వారివారి జీవిత విధానాలను ఈ మాదిరిగా జీవించాలి. ఎలాగైనా పరలోకం విచారించడానికి, దీని మేళ్లు ఎలావుంటాయో స్వయంగా అనుభవించినవారు సైతం విస్తుపోయేలా కొందరు యింకా ఈ విధానాన్ని కాళ్ళదన్ని వ్యతిరేకిస్తున్నారు. యూదా విషయం కూడ దేవుడంటున్నాడు "నీవు సమ్మతించడం లేదు" (15బి వచనం). మన జీవిత యాత్ర ముగించిన పిదప మన గురించి ఏమి చెప్పబడుతుంది? "నీవు ఈ మార్గం గురించి విన్నావు, మరియు దీనిలో నీవు నడిచినావు అని చెప్పబడుతుందా లేక దేవుని శాంతి మార్గంలో నడవడానికి నీవు ఆహ్వానించబడినావు కాని నీవు యిష్టపడడం లేదు కదా? అని చెప్పబడుతుందా?"

## ❖❖❖ ప్రభువు కోరుకొంటున్న విషయాలు ❖❖❖
## (30:18)

వాస్తవాన్ని గమనించినట్టయితే మనం దేవుని పోలికలో చేయబడినాము కాబట్టి. దేవునిలాంటి వారమని చెప్పవచ్చు (ఆదికాండము 1:26). ఆయనకూడ మనలాంటివాడే అనడంలో అతిశయోక్తి లేదు. మనకు కూడ కొన్ని ఆశలు, కోరికలు హృదయంలో ఉంటాయి. అవి తీర్చుకోవాలని బలే తాపత్రయపడతాము. దేవుడు కూడ అంతే, ఆయన గొప్ప విశాల హృదయంలో కూడ ఎన్నెన్నో ఆశలు, అక్కరలు దాగివుంటాయి. అవి చేకూర్చుకోవాలన్న ఆశ ఆయనకు ఉంటుంది. ఆ విషయాన్ని 18వ వచనంలో గమనించగలం: "కావున మీయందు దయచూపవలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు మిమ్మును కరుణింపవలెనని ఆయన నిలుపబడియున్నాడు యెహోవా న్యాయము తీర్చు దేవుడు ఆయన నిమిత్తము కనిపెట్టుకొనువారందరు ధన్యులు."

ప్రభువు యొక్క హృదయ వాంచలేమిటో, దీన్ని ఆయన ఎంతో యిష్టంగా కావాలని కోరుకుంటున్నాడో యిక్కడ మనం బేరీజు వేసి సవివరంగా పరీక్షిద్దాం.

*ఆయనను మనం తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు.* అసలు వాస్తవానికి ఏమైయున్నాడో అనే విషయాన్ని మనం గ్రహించవలెనని కోరుకుంటున్నాడు. ఆయన ఎలావుంటాడో మనకు చెప్పడానికి యేసును ఈ లోకానికి పంపించియున్నాడు.

*ఆయన తన కృపను అనుగ్రహించాలని కోరుచున్నాడు.* మనయందు "కనికరపడవలెనని ఆకాశమందు ఆయన వేచియున్నాడు." ఎవరైతే ఆయనయందు విశ్వాసముంచి ఎంతో విధేయతతో వస్తారో వారినెదుర్కోడానికి ఆయన పరుగెత్తి వస్తాడు.

*మనం ఆయనను ప్రేమించవలెనని కోరుకుంటున్నాడు.* ఆయన ప్రేమను మనం గుర్తించగల్గినప్పుడు మనం ఆనందిస్తూ తిరిగి ఆయనను ప్రేమిస్తున్న స్వభావం మనం చూపిస్తే ఆయన హృదయమెంతో ఆనందభరితమవుతుంది. ఎవరైనాసరే ఆశీర్వదింపబడకుండా ఆయనను కోరుకొనరు సుమా!

దేవునికి మనలను గూర్చియున్న ఆప్యాయత మనం గమనించినట్టయితే ఆయన యొక్క నిత్యత్వ స్వభావ లక్షణాన్ని గుర్తించగలము. ఎప్పటికప్పటికి మారిపోయే మనిషిలాంటి

మనస్తత్వం ఆయనది కాదు. ఈ రోజు ఒక స్వభావం చూపించడం రేపు మరొక స్వభావం చూపించేవాడు కాదు. ఆయన స్వభావ లక్షణాలన్నిటిలో ఆయన పరిశుద్ధుడు, పరిపూర్ణుడు. కాబట్టి ఆయన క్షణక్షణం మార్పు చెందేటంత చవలచిత్తుడుకాదు. ఆయన పరిశుద్ధత నిత్యత్వ లక్షణాలపై ఆనాధారపడి ఆయన కోరికలు ఎదురుతెన్నులు కాస్తుంటాయి కాబట్టి మనం కూడ నిత్య నిరీక్షణ కనుగొనగలము.

### ❖❖❖ పశ్చాత్తాపానికి దేవుని స్పందన ❖❖❖
### (30:19-26)

దేవుని యొక్క సూచనలను యూదా తిరస్కరించి కొట్టి పారవేసిన కారణంగా ఎంతో విచారకరమైన రోజులను ఎదుర్కొంటుంది అనే విషయాన్ని వివరించిన పిదప యెషయా నిరీక్షణా సందేశానికి పూనుకుంటున్నాడు. అతడిలా అంటున్నాడు, యూదా దుఃఖించి రోదించిన దినమొకటి రాబోతుందని. యూదా తన యొక్క మూర్ఖత్వాన్ని మాని ప్రభువుకు మొరపెడుతంది కాబట్టి గొప్ప ఆనందభరితమైన దినము త్వరలో రాబోతుంది. దాని పశ్చాత్తాపానికి జనాబుగా ఆయన అనేక బహుమానాలతో దానిపట్ల తన కృపను విస్తరింపజేస్తాడు.

పశ్చాత్తాప హృదయులైనవారిని దేవుడెంతో ఆశీర్వదిస్తాడో గదా?

*మొదటిగా, వారికి సూచనలిస్తాడు.* యెషయా యిలా అంటున్నాడు, “ప్రభువు నీకు క్లేశాన్నపానములనిచ్చును ఇకమీదట నీ బోధకులు దాగియుండరు నీవు కన్నులార నీ బోధకులను చూచెదవు” (20 వచనం). ఎప్పుడైతే యూదా దేవునికి విధేయురాలైయిందో యిక దేవుడు అదే మార్గంలో నడవాలో ఆ మార్గంలో నడిపించడానికి ప్రారంభించాడు. ఇంకో విధంగా చెప్పాలంటే వారి జీవితాల్లో తన వాక్కు కార్య రూపం దాల్చేదిగా చేస్తున్నాడు. యెషయా యిలా అంటున్నాడు, “మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను - ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును” (21 వచనం). అప్పుడు దేశం దేవునితో జతకలిసి ఆయన నాయకత్వం క్రింద నడుస్తుంది.

*రెండవదిగా, ఆయన దాన్ని పునరుద్ధరిస్తాడు.* అప్పుడు యూదా పశ్చాత్తాప పరిశుద్ధ హృదయంతో దేవునినుండి అందే పరిపూర్ణ నడిపింపుతో దేశంలోని మత మౌఢ్యాన్ని, దుష్టత్వాన్ని రూపుమాపుతుంది. యెషయా భవిష్యతను సూచిస్తూ యిలా అన్నాడు, “చెక్కబడిన మీ వెండి ప్రతిమల కప్పును పోతపోసిన మీ బంగారు విగ్రహముల బట్టలను మీరు అపవిత్రపరతురు హేయములని వాటిని పారవేయుదురు - లేచిపొమ్మని దానితో చెప్పుదురు!” (22 వచనం). జీవితాన్ని గూర్చిన లోతైన పరిపూర్ణ పశ్చాత్తాపం వెనుక గొప్ప ఉజ్జీవం దాగి యున్నది.

*మూడవదిగా, ఆయన గొప్ప శ్రేయోభివృద్ధి ప్రసాదిస్తాడు.* దేవుని యొక్క సూచనలను తూచతప్పక పాటిస్తున్న కాబట్టి అది పశ్చాత్తాపానికి తగిన ఫలములను సమృద్ధిగా ఫలిస్తూ దేశం సర్వ సమృద్ధి సస్యశ్యామలంగా విలుసిల్లుతుంది. ఇక్కడ యెషయా అనే మాటలను గమనించండి, “*తర్వాత*” “నీవు నీ భూమిలో విత్తుటకు నీ గింజలకు కావలసిన వాన ఆయన కురిపించును భూమి రాబడియైన ఆహార ద్రవ్యమిచ్చును అది విస్తార సార రసములు కలదై యుండును ఆ దినమున నీ పశువులు విశాలమైన గడ్డిబీళ్లలో మేయును” (23 వచనం; నొక్కి చెప్పింది నాది). చందోబద్ధమైన భాష ఎంతో హెచ్చు స్థాయిలో వాడుతూ యింకా

యిలా అంటున్నాడు. ప్రతి ఎత్తైన కొండలో నీటి ప్రవాహాధారలు జలజలా పారుతుంటాయి. జాబిల్లి చంద్రుడు సూర్యుని మించిన కాంతితో వెల్లుతూ విరాజిల్లుతుంది. ఆయన తన ప్రజల గాయాలను కడతాడు, స్వస్థపరుస్తాడు, అంటే ఆయన వారిని శిక్షిస్తూ చేసిన గాయాలు కాబట్టి.

ఈ వాక్య భాగానికి అనుగుణంగా వెనువెంటనే జరిగే సంభవమేమంటే దేవుని ప్రజలు చెరనుండి విడిపింపబడి యెరూషలేమును తిరిగి నిర్మించుటకు మరలివస్తారు. మరో విధంగా చూస్తే ఇది పూర్తిగా గాని, కొద్దిగా గాని మెస్సీయాకు సంబంధతమైనదిగా ఉంటుంది. ఇక్కడ ప్రత్యేకంగా, వివరించబడి, విశ్లేషించబడిన విషయమేదైనా అయ్యుండనీయండి. యితర విషయమేదైనా అయ్యుండనీయండి, కాని యిది యింకా అనేక యితర బైబిలు వాక్య భాగాలను క్రోడీకరిస్తుంది. కీర్తనలు 32 మరియు అపొస్తలుల కార్యములు 3:19. ఇక్కడ మనకు విశదీకరించబడిన నిగూఢ సత్యమేమంటే, ఎవరైనా సంపూర్ణ పశ్చాత్తాప హృదయంతో, విధేయతా భావంతో తన వైపు తిరుగుతారో వారికి దేవుడు పరలోక ఆమోదము, యిహలోక ఆశీర్వాదాలు సమృద్ధిగా సమకూర్చగలడు అని అందుచేత ఆయన ఆశీర్వాదాలు మనమీదికి నిరాటంకముగా ప్రవహించునట్లు మనము ఆయన ముందు భయభక్తులతో బ్రతుకుదామని నిశ్చయించు కొందాము గాక!

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖"మృదువైన మాటలు మాతో పలుకుడి" ❖❖❖
### (30:8-10)

తిరుగుబాటువారైన యూదా ప్రజలు ప్రభువు యొక్క సూచనలను వినడానికి వ్యతిరేకించారు, వారు వారి దీర్ఘదర్శులతో యిలా అంటున్నారు, "దర్శనము చూడవద్దని దర్శనము చూచువారితో చెప్పువారును - యుక్త వాక్యములను మాతో ప్రవచింపకుడి మృదువైన మాటలనే మాతో పలుకుడి మాయాదర్శనములను కనుడి" (10 వచనం). వారికి దీర్ఘదర్శులైనా ప్రవక్తలైనా ఒకటే అని చెప్పవచ్చు. 1 సమూయేలు 9:9 ఏమని తెల్పుచున్నదనగా, "యిప్పుడు ప్రవక్తయని చెప్పబడుచున్నవారు గతంలో దీర్ఘ దర్శులని పిలువబడుచున్నారని."

ఈ రోజుల్లో ప్రజలెప్పుడూ సరదా మాటలు వినాలని కోరుకుంటున్నారు, వినోదాలతో సంతోషపర్చాలని ఆహ్లాదకరమైన విషయాలనే కోరుచున్నారు, సంఘాల్లో కూడ వ్యతిరేక బోధలు చేసే బోధకులు వారికి అక్కర లేదు. నేను కూడ ప్రసంగం చేసేటప్పుడు వ్యతిరేక బోధలు చేయవద్దని ఎంచేతనంటే సంఘస్తులు అతన్ని ఇప్పటికీ బాగా వినేయున్నారని కొందరనేవారు.

సంఘం కూడ ఈనాడు సమయానికే విధానాన్ని అనుసరించవలసియున్నదని నేననుకొనుచున్నాను. సంఘపు సహోదరుల్లో తన పట్ల అభిమానాన్ని, నమ్మకతను బోధకుడు సంపాదించుకోగల్గినాడంటే అతడు గతంలో తాను చెప్పనిదానికంటే యింకా ఎక్కువగా

చెప్పగలడు. ప్రజలతో సత్సంబంధాలు గనుక లేనట్లయితే అతడు వారిని గద్దించలేడు సుమా! ఏదెలావున్నా అతడు తమ్మును ప్రేమిస్తున్నాడని గ్రహించియున్నట్లయితే అతనినుండి గద్దింపునయినా పొందడానికి సిద్ధంగానేవుంటారు. బోధకులు అప్పుడప్పుడు కొంచెం బలమైన సందేశాలు అందిస్తూ ఉండాలి. అది కూడ ఆ సహోదరుల పట్ల ప్రేమతోనే అలా చేయాలి.

ఇద్దరు బోధకుల గురించి ఒక కథ చెప్పబడింది. వారు ఒక పట్టణంలో బోధించడానికి వెళ్ళినారు. మొదటి బోధకుడు పట్టణ ప్రజలతో "వారు చేసిన పాపాలనుబట్టి వారు శిక్షింపబడతారు" అని చెప్పినాడు, అలా చెప్పినందుకు అతడు తనకు తాను సంతోష పడినాడు. రెండవ ప్రసంగీకుడు ఆ ప్రజలతో "వారు చేసిన పాపాలనుబట్టి వారు శిక్షించబడతారు" అని చెబుతూ, తాను చెప్పినదాన్నిబట్టి బాధపడినాడు. రెండవ బోధకుడే కొంత మంచి చేసినవానిగా ఉంటున్నాడు. ఏదైనప్పటికీ సంఘం వ్యతిరేకత అనేదాన్ని క్రైస్తవులనబడినవారు ఏది మంచిదో ఏది నమ్మదగినదో దాన్ని ఖండితంగా చెప్పేవారిగావుండాలి. అలాచేయలేనట్లయితే మనం తప్పుచేసినట్లే; మనం తప్పు చేసినట్లే.

## ❖❖❖ "తోపెతు" ❖❖❖
## (30:32, 33)

రాజు కొరకు తోపెతు ఎప్పటినుండో సంసిద్ధత కల్గియున్నది. తోపెతు యెరూషలేము బైట చెత్తవేసే దిబ్బ. యెషయా దీన్ని దేనికి పనికిరాని చెత్తా చెదారం వేసే పెంటదిబ్బగా చేసేంతవరకు గతంలో యిదొక విగ్రహారాధనకు ఒక ముఖ్య క్షేత్రంగా ఉండేది. తర్వాత రానురాను దీన్ని హిన్నోము లోయగా పిలువబడింది. *గెహెన్నా* అనేపేరుకు అర్థం "నరకపు అగ్ని" అన్న మూల పదం నుండి వచ్చింది.

క్రీ.పూ. 621లో యెషయా చేసిన దిద్దుబాటులు, శాసనాల గురించి రెండవ రాజులు 23వ అధ్యాయం చెబుతుంది. అనగా యెషయా దినముల తర్వాత: "ఎవడైనను తన కుమారునేగాని కుమార్తెనేగాని మొలెకునకు అగ్ని గుండము దాటించకుండనట్లు బెన్ హిన్నోము అను లోయలోనున్న తోఫెతు అను ప్రదేశమును అతడు అపవిత్రము చేసెను" (2 రాజులు 23:10). మొలెకు ఆ బలులను హిన్నోము లోయలో నిర్వహించేవారు. ప్రజలంతా యెహోవా వైపు తిరుగునట్లు యెషయా శతవిధాల ప్రయత్నించాడు, చివరకు విగ్రహాలను తుత్తునియలుగా చేసి ఆ స్థలాన్నంతటిని ఒక పాడు దిబ్బగా చేశాడు.

యెరూషలేము దక్షిణ భూమి హిన్నోము లోయ అని పిలువబడినది. ఇక్కడ "లోయ" అనేది హెబ్రీ పదము గె (*ge*). యిది హెల్లెనీయ విధానంగా పదజాలం. "హిన్నోము" అనునది "గెహెన్నా" అనే పదంగా పరిగణింపబడినది. ఇది గెహెన్నా అనేది నరకానికిగల మార్గం పేరు. ఈ రోజుల్లోవలె ఆ దినాల్లో యూదులు వాతావరణంలో పరిశుభ్రంగా ఉంచుకునే సాంప్రదాయాన్ని అనుసరించేవారు కారు. అందుకే వారికి చెత్తవేసుకోవడానికంటూ ప్రత్యేక నదీప్రాతాంలు లేవు. నా చిన్నతనంలో నేను చూచిన విషయం యిప్పటికి నాకు గుర్తున్నది. నేను ఒక చిన్న పట్టణంలో జీవించాను, ఉత్తరంగా చూస్తే పొగపైకి లేస్తూ కనబడుతుంటుంది. అంటే బైట పడేసే చెత్తాచెదారం కాల్చుతున్నట్లు గ్రహించగలం. యెరూషలేము పట్టణం బైట నిత్యం మండుచుండే గెహెన్నా అనే స్థలంవుంది. అదే నిత్య నరకానికి సూచనగా ఉన్నది.

యోషీయా కంటే ముందు కాలంలోనే యెషయా శిశువుల బలిని గూర్చి వ్రాశాడు అంటే

అక్కడ శిశువుల బలి తప్పక జరిగిందని చెప్పాలి. ఇక్కడ చెప్పబడిన సందర్భానికి ఒక ఉద్దేశ పూర్వకంగా రాజబెట్టిన మంట దీనికి సూచనగాయున్నది.